# సంగమయుగంలో అలంకరించబడిన మధుర అలౌకిక మేళా....... 27-2-83

స్నేహం యొక్క గారడీ చేసే పిల్లలతో బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాబా మరియు పిల్లలు కలయిక యొక్క మేళా జరుపుకుంటున్నారు. మేళాలో చాలా వెరైటీ మరియు సుందరమైన వస్తువులు, చాలా సుందరమైన అలంకరణలు మరియు పరస్పర కలయిక ఉంటుంది. బాప్‌దాదా ఈ మధురమేళాలో ఏమి చూస్తున్నారు, ఇది అలౌకికంగా అలంకరించబడిన మేళా, సంగమయుగీలు తప్ప ఎవరు జరుపుకోలేరు. ప్రతి ఒక్కరు ఒకరి కంటే ఒకరు విశేషంగా అలంకరించబడిన అమూల్యరత్నాలు. మీ అలంకారాలు గురించి తెలుసుకుంటున్నారు కదా! అందరి తలపై ఎంతో సుందరమైన ప్రకాశ కిరీటం మెరుస్తుంది! ఈ ప్రకాశకిరీటం మధ్యలో ఆత్మకి గుర్తుగా మెరిసే మణి కనిపిస్తుంది. మీ కిరీటధారి స్వరూపాన్ని చూసుకుంటు న్నారా! ప్రతి ఒక్కరు దివ్యగుణాల అలంకారంతో ఎంతో సుందరంగా అలంకరించబడిన మూర్తులు! ఎంత సుందరమైన అలంకరణ అంటే దీని ద్వారా విశ్వంలో ఆత్మలు అనుకోనప్పటికీ మీ వైపు స్వతహాగా ఆకర్షితం అవుతారు. ఇలా శ్రేష్ట అవినాశి అలంకారం చేసుకున్నారా? ఈ సమయంలో ఈ అలంకరణకి స్మృతిచిహ్నంగానే భక్తులు మీ జడచిత్రాలను కూడా చాలా సుందరంగా అలంకరిస్తున్నారు. ఇప్పటి అలంకరణ ద్వారా అర్ధకల్పం చైతన్య దేవాత్మ రూపంలో అలంకరించబడతారు మరియు అర్ధకల్పం జడ చిత్రాల రూపంలో అలంకరించబడతారు. ఇటువంటి అవినాశి అలంకరణ బాప్‌దాదా పిల్లలకు ఇప్పుడే చేస్తున్నారు. ఈరోజు బాప్‌దాదా ప్రతి పిల్లవాని యొక్క వర్తమానం మరియు మీ రాజ్యం యొక్క దేవతారూపం మరియు భక్తి మార్గంలో స్మృతిచిహ్నచిత్రం ఈ మూడు స్వరూపాలు చూసి సంతోషిస్తున్నారు. మీరందరు కూడా మీ మూడు రూపాల గురించి తెలుసుకున్నారు కదా! జ్ఞానశేత్రం ద్వారా మీ మూడు రూపాలు చూసారు కదా!

ఈరోజు బాప్‌దాదా కలయిక యొక్క నింద పూర్తి చేయడానికి వచ్చారు. నిర్బంధుడిని కూడా బంధనలో బంధిస్తున్నారు, ఇది పిల్లల యొక్క అద్భుతం. బాప్‌దాదాకి కూడా ఈ లెక్క ప్రకారం కలుసుకో అని లెక్క నేర్పిస్తున్నారు అంటే గారడీవారు ఎవరు! బాబానా లేక మీరా? పిల్లలు ఎలాంటి స్నేహం యొక్క గారడి చేస్తున్నారంటే బాబాకి పిల్లల దృష్టి తప్ప ఇంకేది ఉండటం లేదు. నిరంతరం పిల్లలనే జ్ఞాపకం చేస్తున్నారు. మీరందరు తింటున్నా కూడా ఒకరిని ఆహ్వానిస్తున్నారు. ఎంతమంది పిల్లలతో తినాలి! ఎన్ని సార్లైనా భోజనం దగ్గరే పిలుస్తున్నారు! తింటున్నా, నడుస్తున్నా కూడా చేతిలో చేయి ఇచ్చి నడుస్తున్నారు. నిద్రపోతున్నా వెంటే నిద్రపోతున్నారు. ఇంతమంది పిల్లల వెంట తింటూ, నిద్రపోతూ, నడుస్తూ ఉంటే ఇంకేమి ఖాళీ ఉంటుంది! ఏ కర్మ చేస్తున్నా మేము నిమిత్తం పని నీదే అంటున్నారు. నీదే, చేయించు మేము నిమిత్తంగా చేయి కదుపుతాము అంటున్నారు. అది కూడా చేయాలి కదా! మరలా ఏ సమయంలో అయినా కొద్దిగా తుఫానులు వచ్చినా కూడా నువ్వే చూసుకో అంటున్నారు. తుఫానులను తొలగించే పని కూడా బాబాకి ఇస్తున్నారు. కర్మల యొక్క భారం కూడా బాబాకి ఇచ్చేస్తున్నారు. సదా తోడు కూడా పెట్టుకుంటున్నారు. అంటే గొప్ప గారడీవారు ఎవరు అయ్యారు? భుజాల యొక్క సహాయోగం లేకుండా ఏదీ జరుగదు అందువలనే మాల జపిస్తారు కదా! మంచిది.


Created by Universal Document Converter